తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
02 ఏప్రిల్ 2026
పేజీలు : 12
Follow :

# ఆన్‌లైన్ ద్వారానే ఇసుక బుకింగ్

**ఏప్రిల్ 1 నుండి మాన్యువల్ కూపన్‌లు జారీ చేయరాదు**

**పోల్కశీ పల్లిలో ఇసుక రీచ్,పి. ఏ.సి.ఎస్ ఎరువుల దుకాణం తనిఖీ**

**కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మహోబుహబ్ నగర రూరల్ ఏప్రిల్ 01 (జనం సాక్షి): మండలకేంద్రంలో ఉన్న ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపుల గురించి తెలుసుకున్నారు. పోల్కశీ పల్లిలో మండలంలోని పోల్కంపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉన్న ఇసుక రీచ్‌ను సందర్శించారు. రీచ్ నుండి ఇసుక సరఫరా కేటాయింపు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లాలో ఇసుక కేటాయింపులు ఏప్రిల్ 1 నుంచి పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని, తదనుగుణంగా ఇసుక బుకింగ్ ను ఆన్లైన్లోనే నిర్వహించాలని అధికారులకు అన్నారు. ఈ సందర్భంగా అక్కడున్న స్యాండ్ రీచ్ అధికారి రంగయ్యా తో మాట్లాడుతూ ఇసుక బుకింగ్ ఆన్లైన్ ద్వారానే తీసుకుంటున్నారా, రోజుకు ఎన్ని బుకింగ్స్ వస్తున్నాయి, 10 కిలోమీటర్ల పరిధిలో ఇసుకను తరలించేందుకు ఎంత పేమెంట్ తీసుకుంటున్నారు, లేబర్ కు ఎంత చెల్లిస్తున్నారు, ఇసుక అక్రమ తవ్వకాలేమైనా జరుగుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు. ఇసుక కేటాయింపులో పారదర్శకత పాటించడంతో పాటు ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. పోల్కంపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని మిగతా2లో

# శ్రద్ధగా చదివితేనే భవిష్యత్తు : మంత్రి



అమరచింత ఆత్మకూరు జనం సాక్షి పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంవి రామన్ స్కూల్లో ఏర్పాటుచేసిన విజ్ఞాన వైభవం 2026ను రాష్ట్ర క్రీడలు పాడి పరిశ్రమ అభివృద్ధి పశుసంవర్ధక శాఖ మంత్రులు వాకిటి శ్రీహరి వారితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో 51 స్టాల్స్‌లో విద్యార్థులు సందర్శించిన 741 ప్రదర్శనను వినూతన ఆవిష్కరణలను అతిథులు పరిశీలించి అభినందిం చారు. ఎంవి రామన్ స్కూల్ డైరెక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఆత్మకూర్‌లో ఇంగ్లీష్ మీడియంలో స్కూల్ పెట్టాలని ఆలోచనతో స్కూల్ గొప్పతనాన్ని స్కూల్లో పాటించే విద్య నియమాలను విద్యార్థిని విద్యార్థులకు నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం రెసిడెన్షియల్ సి. బి.ఎస్. సిలబస్‌లను ఇంగ్లీష్ మీడియం లో బోధించి విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా.గొప్పగా పాఠాలను బోధించే స్కూల్ గా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ఎం.వి.రామన్ ప్రథమ స్థానంలో నిలిచింది. అని చెప్పారు. అనంతరం ముఖ్య అతిథులుగా వచ్చిన మిగతా2లో

# కలెక్టర్ విస్తృత పర్యటన

**దుకాణం,తహశీల్దార్ కార్యాలయం తనిఖీ**



మహబూబ్ నగర్ మూసాపేట ఏప్రిల్ 01 (జనం సాక్షి): ప్రభుత్వ ఆదేశాల ననుసరించి బుధవారం నుండి జిల్లాలో ఇసుక బుకింగ్,సరఫరాను మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్‌లో మాత్రమే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మూసాపేట మండలంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం విస్తృత పర్యటన నిర్వహించి, మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, చౌకధర దుకాణం, ఇందిరమ్మ ఇళ్లు, అనంతరం పోల్కంపల్లి మిగతా3లో




## డ్రగ్స్ టెస్టులపై మంచు విష్ణుకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సవాల్

జడ్చర్ల, ఏప్రిల్ 1 (జనంసాక్షి): తెలంగాణలో డ్రగ్స్ వ్యవహారం రాజకీయ నేతలు వర్సెస్ టాలీవుడ్ అన్నట్లుగా మారుతోంది. ఇటీవల నటులు డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలంటూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మా అధ్యక్షుడు మంచు విష్ణు సోషల్ మీడియాలో స్పందించగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. బుధవారం ఆయన జడ్చర్లలో విలేకరులతో మాట్లాడుతూ మిగతా2లో

# నియోజకవర్గంలో అక్రమాలు జరిగితే ఊరుకోను

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 01 (జనం సాక్షి) సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 294/2లో సుమారు 3 ఎకరాల 20 గుంటల అసైన్డ్ భూమి కేటాయింపుపై వివాదం చెలరేగింది. ఈ భూమిని టీజీఐఐసీ టి జి ఐ ఐ సి పేరుతో కుసుమ్ కుమార్ అనే వ్యక్తికి కేటాయించినట్లు సమాచారం వెలుగులోకి రావడంతో విషయం తీవ్ర చర్చనీయా ంశంగా మారింది. కొండాపూర్ మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన రాజ్ మహమ్మద్ సమస్యను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించారు. బాధితుడు గత 50 సంవత్సరాలుగా ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, సరైన పరిహారం చెల్లించకుండా అధికారుల చర్యలు అన్యాయమని ఎమ్మెల్యే



ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పోలీసుల సహకారంతో బాధితుడిని భయభ్రాంతులకు గురిచేస్తూ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని బెదిరించడం, సాగులో ఉన్న కంది పంటను ధ్వంసం చేయడం మిగతా2లో



## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

తూప్రాన్ ఏప్రిల్ 1 (జనం సాక్షి): తూప్రాన్ పట్టణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మాల ధారణ చేసిన సుమారు 250 మంది హనుమాన్ భక్తులు ఇరుముడి ధరించి ఆలయ పూజారి గురు స్వామి ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. జై శ్రీరామ్ జై హను మాన్ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహా అన్న దానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆత్రేయ శర్మ తెలిపారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ రాథోడ్ జైపాల్ పుర ప్రముఖులు నాయకులుపాల్గొన్నారు .

## గ్రామసభలను విజయవంతం చేయాలి

– ఎంపీడీవో ప్రశాంత్

చిలప్ చెడ్,01ఏప్రిల్ జనంసాక్షి : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నేడు ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించబడనున్నాయని మండల ఎంపీడీవో ప్రశాంత్ అన్నారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాల అమలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యలు అలాగే గ్రామంలోని అవసరాలపై చర్చించబడుతుందని ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, పారదర్శకతను నిర్ధారించడం ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

## తెల్లాపూర్‌లో వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ..



తెల్లాపూర్, ఏప్రిల్ 1 (జనం సాక్షి) తెల్లాపూర్‌లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప స్వామి వారి పాదసేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. విశ్వకర్మ సంఘం సభ్యులు ప్రభు చారి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ భూచి రెడ్డి, మాజీ కౌన్సిలర్ కంజర్ల శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ టెస్టులపై మంచు విష్ణుకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సవాల్



మంచు విష్ణు కేవలం ట్విట్టర్‌లో పోస్టులు పెడితే సరిపోదని, దమ్ముంటే డ్రగ్స్ టెస్టులు చేయించుకుని ఆ రిపోర్టులను బహిరంగంగా ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా తాను ఇప్పటికే పరీక్షలు చేయించుకుని రిపోర్టును వెల్లడించానని, అదే ధైర్యం నటులకు ఉందా అని ప్రశ్నించారు. గతంలో మంచు మోహన్ బాబు రాజ్యసభ ఎంపీగా ఉన్నప్పుడు ఏ పరీక్షలు చేయించుకున్నారో చెప్పాలని, ఆయన బాటలోనే తాము కూడా పరీక్షలకు సిద్ధమని సవాల్ విసిరారు. సొంత తమ్ముడికే పరీక్షలు చేయించలేని వారు ఇతరుల గురించి మాట్లాడటం సరికాదని విమర్శించారు. సినిమాకు ముందు మద్యం, ధూమపానానికి వ్యతిరేకంగా ప్రకటనలు ఇచ్చినట్లే, తాము డ్రగ్స్ తీసుకోవడం లేదని నటులు కూడా స్పష్టమైన ప్రకటనలు ఇవ్వాలని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఘనంగా హనుమాన్ విజయోత్సవం

### - 27 అడుగుల అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ...

రామచంద్రాపురం,ఏప్రిల్ 1 (జనం సాక్షి): బీహెచ్ఈఎల్ ఎం.ఐ.జి కాలనీలో నిర్వహించిన శ్రీ రామా లయము – శ్రీ హనుమాన్ విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా 27 అడుగుల శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పటాన్చెరు ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆదర్శ్ రెడ్డి ,భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి లు భక్తి శ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భీమ్ రెడ్డి, సత్యనారాయణ, టి.వి. రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, నాగమణి, సొసైటీ మాజీ డైరెక్టర్లు వెంకట్ రావు, నారాయణ గౌడ్, నీలకంఠం,



రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, సంపత్ గౌడ్, చిన్న, రాకేష్ రెడ్డి, కుమార్, స్థానిక నాయకులు భాస్కర్ ముదిరాజ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నియోజకవర్గంలో అక్రమాలు జరిగితే ఊరుకోను

వంటి చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.




రైతు జీవనాధారాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. గతంలో ఏపీఐఐసీ ద్వారా ఈ భూమిని ఇతరులకు కేటాయించే ప్రయత్నాలు జరిగాయని, ప్రస్తుతం టీజీఐఐసీ ద్వారా కుసుమ్ కుమార్‌కు కేటాయించినట్లు వస్తున్న సమాచారం అనుమానాలకు తావిస్తున్నదని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. మొత్తం వ్యవహారంలో పారదర్శకత లోపించిందని అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని అత్యంత గంభీరంగా పరిగణించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ కి లేఖ రాసి పూర్తి వివరాలు వెల్లడించారు. అక్రమ భూమి కేటాయింపుపై తక్షణ విచారణ జరిపి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధిత రైతుకు న్యాయం చేయాలని కోరారు.

## ఆన్‌లైన్ ద్వారానే ఇసుక బుకింగ్

సందర్శించి, అక్కడ ఉన్న పి. ఏ .సి.ఎస్ ఎరువుల దుకాణం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మూసాపేట వ్యవసాయ అధికారి అనిల్ తో మాట్లాడుతూ యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్ గురించి తెలుసుకున్నారు. అలాగే రైతులకు ఎరువులు సమయానికి అందుతున్నాయా, అందుబాటులో ఉన్న నిల్వలు రైతుల అవసరాలకు సరిపోతున్నాయా అనే విషయాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం అక్కడున్న ఎరువుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎరువుల విక్రయం, నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో‌లో నమోదు చేయాలని, రికార్డులను సరిగా నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్.డి.ఓ నవీన్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,పౌర సరఫరాల డి.ఎం. రవి నాయక్,గృహ నిర్మాణ పి.డి.ఉపేందర్ రెడ్డి,మైన్స్ ఏ.డి.గోవింద రాజులు,తహశీల్దార్ రాజు తదితరులు ఉన్నారు.

## శ్రద్ధగా చదివితేనే భవిష్యత్తు : మంత్రి



మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఏకాగ్రతతో ఉండి. ఒక టీచర్ బోధించే విద్యను సక్రమంగా వింటూ స్కూల్ ముగిసినంత తర్వాత ఇంటి దగ్గరికి వెళ్లి చెప్పిన విద్యను గుర్తుచేసుకొని చదివితే మంచి ఫలితాలను సాధించే విధంగా ఉంటుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంవి రామన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్ ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రైమతుల్లా మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ



శ్రీనివాసులు, ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ పరమేష్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తులసిరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండ సీఎం రిలీఫ్ ఫండ్

### ఎమ్మెల్సీ అంజిరెడ్డి



మునిపల్లి, ఏప్రిల్ 01 (జనం సాక్షి) వివిధ రోగాల బారిన పడి చికిత్స పొందుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుం దని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని మేళా సంఘం గ్రామానికి చెందిన పడమటి పరువయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందడంతో ఎమ్మెల్సీ అంజి రెడ్డి, గోదావరి సహ కారంతో రూ. 18000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనారోగ్యం కారణంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట నరసింహ రెడ్డి, మునిపల్లి మండల బీజేపీ అధ్యక్షులు పడమటి నాగిశెట్టి,మండల బీజేపీ నాయకులు సంగమేశ్వర్ పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించాలి : ఎస్పీ

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 01 (జనం సాక్షి) సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ, స్టేషన్ రికార్డులను బుధవారం పరిశీలించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రతను పరిశీలించారు. వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని సూచించారు. స్టేషన్ రికార్డులు జనరల్ డైరీ, హిస్టరీ షీట్లు, పిటిషన్ రిజిస్టర్‌లను తనిఖీ చేస్తూ.. అన్ని రికార్డులు తాజా సమాచారం తో అప్డేట్‌గా ఉంచాలని అన్నారు. పెండింగ్ మరియు అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఎస్. హెచ్. ఓ కు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం "అరైవ్ అలైవ్" వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రోడ్డు నిర్మాణంలో లోపాలను, అధిక ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలనౌ గుర్తించి, ఎన్ హెచ్ ఎ ఐ తో చర్చించి, మరమ్మతులు చేయించాలని అన్నారు. తరచూ వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, నాకాబంది వంటి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, కేడీలు, అనుమా నితులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ క్రాంతి కుమార్, ఎస్సై మధుసూదన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి వేడుకకు పేటకు చీకోటి ప్రవీణ్ రాక

నారాయణపేట ఏప్రిల్ 1(జనం సాక్షి):
నారాయణపేట జిల్లా కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 2న సాయంత్రం బారంబావి నుంచి నిర్వహించనున్న వీర హనుమాన్ శోభాయాత్రకు ముఖ్య అతిథిగా చికోటి ప్రవీణ్, మదన్ గుప్తా హాజ రవుతున్నట్లు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు కన్న శివకుమార్, ప్రవీణ్, శ్రవణ్, ప్రకాష్ భట్టాడ్, సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం సాయంత్రం నిర్వ హించే వీర హనుమాన్ శోభా యాత్రకు జిల్లా కేంద్రంలోని అన్ని వార్డుల నుంచి, బస్తీల నుంచి పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. శోభాయాత్ర అనంతరం గొడుగు గేరీ హనుమాన్ మందిరం వద్ద సభ ఉంటుం దన్నారు. కాషాయ ధ్వజాల తో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# కలెక్టర్ విస్తృత పర్యటన

గ్రామంలో ఇసుక రీచ్, ఎరువుల దుకాణం ను తనిఖీ చేశారు. తొలుత మూసాపేట్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మన ఇసుక విధానం ద్వారా ఇసుక బుకింగ్ ఏ విధంగా నిర్వహిస్తున్నారు పరిశీలించారు .జిల్లాలో ఇసుక బుకింగ్,సరఫరా నూరు శాతం ఆన్లైన్ లో ద్వారానే నిర్వహించనున్నట్లు,మాన్యువల్ గా కూపన్ లు జారీ చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.భూ భారతి దరఖాస్తుల పై సమీక్షించారు.14 దరఖాస్తులు పరిష్కరించవలసి ఉందని తహశీల్దార్ తెలిపారు.నిర్ణీత పెండింగ్ లో నున్న భూ సమస్యల దరఖాస్తులను నిర్ణీత వ్యవధి లో పరిష్కారం చేయాలని ఆదేశించారు . అనంతరం మండల కేంద్రంలో ఉన్న చౌకధర దుకాణం నెంబర్ 4 ను సందర్శించారు లబ్ధిదారుల తో మాట్లాడి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నాణ్యత ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. బియ్యం నాణ్యత బాగుందని కలెక్టర్ కు తెలిపారు, ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సన్న బియ్యం ఉచితంగా ఏప్రిల్ 30 వరకు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు

# టీఎన్జీవో సంఘ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ ఎస్పీకి ఘనంగా సన్మానం

మెదక్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)
మెదక్ జిల్లా శాంతిభద్రతల పర్యవేక్షణలో అదనపు ఎస్పి మహేందర్ సేవలు అభినందనీయమని అనుక్షణం శాంతిభద్రతలపై నిఘా చేపట్టారని అన్నారు. టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు నరేందర్ అన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో సిఐడి విభాగంలో ఎస్పీగా పదోన్నతి పొంది పదవి విరమణ గావించినందుకు ఏఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా లోని అన్ని వర్గాలతో శాంతి కమిటీల ద్వారా ఫ్రెండ్లీ పోలీస్‌గా ప్రజల ఆదరణ పొందేందుకు అదనపు ఎస్పీగా తను చేసిన ప్రయత్నం మరువలేనిదని వారి సేవలను కొనియాడారు. అనంతరం వారిని శాలువా పూల మొక్కతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, సంయుక్త కార్యదర్శులు పోతురాజు శంకర్, కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి సలీం, పర్యవేక్షకులు వాల్యా నాయక్, అనురాధ, క్లాస్ ఫోర్త్ అసోసియేషన్ కార్యదర్శి రిజ్వానలి, ఎస్ పి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పూజారులకు ఘన సన్మానం

కోహెడ ఏప్రిల్ 01:(జనంసాక్షి): మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం ముగిసిన సందర్భంగా ఆలయ పూజారి బ్రహ్మశ్రీ డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ, వంగిపురం శ్రావణ్‌లను సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల శంకర్ ఘనంగా సన్మానించారు. గత వారం రోజులుగా స్వామి వారి సేవ కార్యక్రమాలు, అలాగే తదితర కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా వారిని సన్మానం చేసినట్లు శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యెలసాని దర్గ రెడ్డి, హరి రవీందర్ ,ఆకు బత్తిని శ్రీనివాస్, యెలసాని వెంకటరమణారెడ్డి ,పిల్లి ప్రభాకర్, సుదర్శన్ ,కొంకటి రాజకుమార్, తూముల శ్రీధర్, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

# హాస్టల్ వార్డెనపై చర్యలు తీసుకోవాలి : యుఎస్ఎఫ్ఐ

మెదక్ ఏప్రిల్ 01 (జనం సాక్షి) హాస్టల్ వార్డెనపై చర్యలు తీసుకోవాలని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో హాస్టల్ల సమస్యలు పరిష్కారం చూపే దిశగా అధికారులు చూడటం లేదని అన్నారు. మెదక్ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, వేలపర్స్ తమ కూర్చిలకే పరిమితం అవుతున్నరని జిల్లా కలెక్టర్ వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మండల ప్రాంతంలో వున్న హాస్టల్లో వార్డెన్లు విధులకు సరిగ్గా రావడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లా కలెక్టర్ ఉన్నంత అధికారుల పై చర్యలు తీసుకోవలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపడుతామని ఆయన హెచ్చరించారు.



# అవినీతి ఆరోపణలపై ప్రమాణానికి సిద్ధమా..?

## ఎమ్మెల్యే గూడెం ఆరోపణలపై కాటా శ్రీనివాస్ గౌడ్ సవాల్..

పటాన్‌చెరు, ఏప్రిల్ 1 (జనం సాక్షి)
పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వైఖరిపై మండిపడ్డారు. తమ కుటుంబంపై స్థాయి గురించి మాట్లాడటం సరికాదని, పేదలకు అండగా నిలబడిన చరిత్ర తమ కుటుంబానిదని పేర్కొన్నారు. "మా కుటుంబం పేరుతో అనేక కాలనీలు ఉన్నాయి. ఇలాంటి చరిత్ర కలిగిన కుటుంబంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం తగదు" అని అన్నారు. గతంలో గూడెం ఎమ్మెల్యేగా గెలవడంలో తమ కుటుంబం రాజకీయంగా సహకరించిందని, ఇప్పుడు అదే కుటుంబంపై ఆరోపణలు చేయడం తగదని విమర్శించారు. "స్థాయి అంటే భూ ఖబ్జాలు చేయడమా..? పార్టీలు మారడమా..?" అని ఆయన ప్రశ్నించారు. నియోజ కవర్గంలో భూముల ఆక్రమణలు పెద్ద ఎత్తున జరుగుతు న్నాయని ఆరోపించిన కాటా శ్రీనివాస్ గౌడ్, పలు సర్వే నంబర్లను ప్రస్తావించారు. 62 సర్వే నంబర్‌లో కేటాయి ంపులు జరిగిన భూములను ప్లాట్లుగా మార్చి అమ్మకాలు జరిపారని, 64, 65 సర్వే నంబర్లకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అలాగే 453 సర్వే నంబర్‌లో ఎం ఎల్ ఏ అనుచరులు ప్లాట్లు వేయడానికి సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ఇంద్రేశం ప్రాంతంలోని 178 సర్వే నంబర్‌లో కూడా అక్రమంగా ప్లాట్లు వేయడానికి



ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న కారణంగా అక్రమంగా వందల కోట్లు సంపాదించుకున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏం ఎల్ ఏ గా రెండు లక్షల జీతం తీసుకుంటున్న గూడెం ఇంతటి ఆస్తులు సంపాదించలేరు. అంత డబ్బు ఎలా వస్తుందో ప్రజలకు చెప్పాలి" అని ప్రశ్నించారు. గతంలో గూడెం కుందంబండించిన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన పత్రాలను బహిరంగం చేస్తున్నామని తెలిపారు. తాను చేసిన ఆరోపణలు నిజమని నిరూపించేందుకు సిద్ధమని, అవసరమైతే తల నరుక్కుంటానని తీవ్ర వ్యాఖ్య చేశారు. "నాపై గూడెం చేసిన ఆరోపణలు నిజమైతే నిరూపించాలి. శివాలయంలో ప్రమాణం చేద్దాం" అంటూ ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. గురువారం ఉదయం 11 గంటలకు బీరంగూడ శివాల యంలో పసుపు బట్టలతో ప్రమాణం చేయడానికి తాను సిద్ధమని, ధైర్యం ఉంటే ఎమ్మెల్యే కూడా రావాలని అన్నారు. అలాగే, తన సర్పంచ్ పదవి తీసివేయడంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, హరీశ్ రావు పాత్ర ఉందని ఆరోపించారు. తనను కాపాడుకోవడానికి పార్టీలు మారే చరిత్ర ఎమ్మెల్యేకి ఉందని విమర్శించారు.

# యాజమాన్యాల పెత్తనం తగ్గించాలి

**చికెన్ సెంటర్ల యజమానుల నిరసన**

మెదక్, ఏప్రిల్ 1 (జనం సాక్షి): చికెన్ సెంటర్ యాజమాన్యలకు మార్జిన్ మని ఇవ్వడం లేదుని రిటైల్ వ్యాపారులను ఫౌల్ట్రీ యాజమాన్యాలు దోచుకుంటున్నాయని, వెంటనే మార్జిన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణ ములో రెండు రోజుల పాటు చికెన్ సెంటర్ల బంద్ నిర్వహించారు.

చికెన్ సెంటర్ యాజమాన్యలు నిరసన తెలుపుతూ ఆటో నగర్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించరు. అనంతరం నిర్వాహకులు నర్సాగౌడ్, ఇంత్యాజ్అలీలు మాట్లాడుతూ షాలిమార్, వెన్‌కబ్, స్నేహ, ఐబి, శ్రీనివాస, కళింగ మరికొన్ని ఫౌల్ట్రీ కంపెనీలు ఒక కేజీ చికెన్‌కు రూ.15 నుండి 20ల వరకు ఇవ్వాలన్నారు. గతంలో ఆయా కంపెనీలు మార్జిన్ ఇచ్చేవని తెలిపారు.

ప్రస్తుతం ఆ కంపెలన్నీ సిండికెట్‌గా ఏర్పడి రిటైల్ వ్యాపారులకు ఎలాంటి మార్జిన్ ఇవ్వడం లేదన్నారు. జిల్లా కేంద్రమైన మెదక్‌లో మొత్తం 25 వరకు చికెన్ సెంటర్లు ఉంటాయని తెలిపారు. ఫౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ ఇవ్వక పోవడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు.కంపెనీల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ రెండు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేపట్టినట్లు తెలిపారు. కంపెనీలు స్పందించకుంటే మరింత పోరుకు ముందుకు వెళ్తామని తెలిపారు. వేణు, సన్ను, షఫీ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.




# పారాక్వాట్ గడ్డి మందు అమ్మితే చర్యలు

**– జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్**



మెదక్ ఏప్రిల్ 1 (జనం సాక్షి) ఫర్టిలైజర్ దుకాణదారులు పారాక్వాట్ గడ్డి మందు నిల్వలు,అమ్మకాలపై నిషేధం విధించడం జరిగిందని, రైతులు పారాక్వాట్ గడ్డి మందు కొనడం వాడడం చేయరాదని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ అన్నారు. పారాక్వాట్ గడ్డి మందు నిషేధంపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు. 01 . 04. 2026 నుండి పారాక్వాట్ గడ్డి మందు మరియు దాని ఉత్పన్నాళ్ళు/సుత్రికరణ అమ్మకాలు, నిల్వల పై పై తెలంగాణ ప్రభుత్వం 60 రోజుల వరకు నిషేధం విధిస్తూ జీవో ఎంఎస్ .నెంబర్ 24 ఉత్తర్వులు జారీ చేసిందనీ, కావున మెదక్ జిల్లా రైతులందరికీ విజ్ఞప్తి చేయడం ఏమనగా పారాక్వాట్ గడ్డి మందు కొనడం, వాడకం చేయరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి పారాక్వాట్ గడ్డి మందు అమ్మిన ఫర్టిలైజర్ దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోబడుననీ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వంటా వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

: ఉమ్మడి మెదక్ జిల్లా జాయింట్ సెక్రటరీ బి. చంద్ర భానప్ప

మెదక్, ఏప్రిల్ 1 (జనం సాక్షి): తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఈ జెఏసి) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు గురువారం తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల పరిధిలోని సర్కిల్ కార్యాలయాల ఎదుట తలపెట్టిన ధర్నా, వంట వార్పు కార్యక్రమం విజయవంతం చేయాలని

టివిఏసి జెఏసి ఉమ్మడి మెదక్ జిల్లా జాయింట్ సెక్రటరీ బి.చంద్ర భానప్ప తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం విద్యుత్ సర్కిల్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 01: అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో వేద పండితులు చైతన్య శర్మ, నాగరాజ్ శర్మ, రాజు శర్మ వేద మంత్రోచరణల మధ్య పడిపూజ ఘనంగా నిర్వహించారు.ఉదయం అయ్యప్ప స్వామి అభిషేకం,గణపతి పూజ, పుష్పార్చన, మంత్ర పూజ కార్యక్రమాలతో పాటు స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయం నుంచి మంగళ వాయిద్యాలు, అయ్యప్ప భక్తుల శరణ ఘోషతో ఆలయం ఆవరణలో అయ్యప్ప స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులకు మద్యం తరలింపు అరికట్టాలి

**- రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు**

నారాయణఖేడ్, ఏప్రిల్ 01 (జనం సాక్షి) ప్రస్తుతం సమాజంలో మద్యం బానిసత్వం రోజు రోజుకు పెరుగుతూ అనేక కుటుంబాలను రోడ్డున పడేస్తోందని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం వ్యసనం కారణంగా కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, మహిళలు, పిల్లలపై హింస పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. రోజువారీ కూలీలు సంపాదించిన డబ్బును మద్యం కోసం ఖర్చు చేస్తుండటంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా గ్రామాలు, తాండాలలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు మద్యం వినియోగాన్ని మరింత పెంచుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ బెల్ట్ షాపులకు తెల్లవారుజామున నుండే మద్యం సరఫరా జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అలాగే యువత మద్యం బానిసత్వానికి లోనవకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడాలంటే మద్యం పై ఉక్కుపాదం అవసరమని ఆయన స్పష్టం చేశారు. మద్యం మత్తులో విషాదకర ఘటనలు చోటుచేసుకు ంటున్నాయి. కంగ్టి మండలం చౌకన్‌పల్లి గ్రామంలో మద్యం మత్తులో పురుగుల మందు తాగిన ఘటన చోటుచేసుకుందన్నారు. ఇలాంటి ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ఎక్సైజ్ శాఖ వెంటనే స్పందించి మద్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని డిమాండ్ చేశారు.




# ఉదారత చాటుకున్న ఉపాధ్యాయుడు సుంకరి కృష్ణ



మెదక్, ఏప్రిల్ 1 (జనం సాక్షి ): మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల శిరీష ప్రసూతి నిమిత్తం మెదక్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వెళ్లడంతో ఆమెకు అత్యవసరంగా బిఏ నెగటివ్ రక్తంబి అవసరమని డాక్టర్లు తెలియజేశారు. దీంతో కుటుంబస్తులు సోమవారం రోజు సోషల్ మీడియాలో ఏ నెగటివ్ రక్తం అత్యవసరం అని మెసేజ్ పోస్ట్ చేయడంతో, టేక్మాల్ మండలం బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సుంకరి కృష్ణ తక్షణం స్పందించి తనది బిఏ నెగటివ్‌బి రక్తం అని రక్తదానం చేస్తానని కుటుంబస్తులకు సమాచారం ఇవ్వడంతో ఈరోజు మెదక్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో నేరెళ్ల శిరీష కు రక్తదానం చేశారు. ఉపాధ్యాయుని ఉదారత పట్ల కుటుంబ సభ్యులు అభినందించి, ధన్యవాదాలు తెలియజేశారు.

## అబ్దుల్ వాజీదు కుటుంబానికి అండగా మాజీసర్పంచ్ బృంగిఆనంద్ కుమార్




కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 01, (జనంసాక్షి): కల్వకుర్తి పట్టణంలోని దేవరకొండ రోడ్డులో రోడ్డు ప్రమాదం లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే సుమారు రాత్రి 8:30 గంటలకు లారీ అసోసియేషన్‌లో అబ్దుల్ వాజిద్ తన లారీని పక్కకు ఆపి రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన బైక్ ఢీకొట్టడంతో బలమైన గాయాలు అయ్యాయి. కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకెళ్లడం జరిగింది. అబ్దుల్ వాజిద్ పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి హైదరాబాద్ హాస్పిటల్‌కి తరలించడం జరిగింది. హైదరాబాద్ సమీపంలో వెళ్లిన తర్వాత అబ్దుల్ వాజీదు మృతి చెందడం జరిగింది. అక్కడినుండి డెడ్ బాడీని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి అతనికి కాంగ్రెస్ పార్టీ తరఫున ఏలాంటి సహాయం చేయడానికి అయినా ముందుంటానని అన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**- ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

వెల్దండ ఎప్రిల్ 01 (జనంసాక్షి) : గ్రామ పంచాయితీ అభివృద్ధి పై బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో,వెల్దండ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచి యెన్నం భూపతి రెడ్డిలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాద పూర్వంగా కలిశారు. అనంతరం వారు గ్రామానికి సంబందించిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే తో చర్చించారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పసునోజు వాణి పురుషోత్తమా చారి, ముదికొండ కవిత రమేష్, గుద్దటి కిష్టయ్య,మసిగుండ్ల వెంకటేష్, మారేపల్లి మంజుల శ్రీనివాస్,నాయకులు కొయ్యల పుల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్, బొక్కల శ్రీనివాస్, పందెం రమేష్ రెడ్డి, రేవల్లి దర్గయ్య, రేవల్లి రాజు, కూన వెంకటయ్య, జంగిలి ఆనంద్ రాజ్ తదితరులు ఉన్నారు.





# న్యాయవాదుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా

**- జడ్చర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. యాదిరెడ్డి**

జడ్చర్ల, ఏప్రిల్ 1 (జనంసాక్షి): జడ్చర్ల న్యాయవాదుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పాటుపడతానని జడ్చర్ల అడ్వకేట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు బి ఆదిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జడ్చర్ల అడ్వకేట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. నూతన కమిటీ సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఎన్నికల అధికారి మహేశ్వర్ రెడ్డి ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా బి. యాదిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శిగా సల్లా రాములు, కోశాధికారిగా పాండు కుమార్, జాయింట్ సెక్రటరీగా లక్ష్మీ నారాయణ, గ్రంథాలయ కార్యదర్శిగా సాహితీ రెడ్డి, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా హాజీ అబ్దుల్ రవుఫ్ బాధ్యతలు చేపట్టారు. ఈసీ సభ్యులుగా విజయలక్ష్మి, శేషమ్మ తిరుపతయ్యలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన అధ్యక్షుడు బి. యాదిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను సీనియర్ న్యాయవాదులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు భగవంతు రెడ్డి, డి. తిరుపతి, టి. శ్రీనివాస్ గౌడ్, మాలిక్ షాకీర్, భాస్కర్ రెడ్డి, విశ్వేశ్వర్, జంగయ్య, ఇఫ్తాకారుద్దీన్, రమేష్, మురళీకృష్ణ రావు, ప్రశాంత్ కుమార్, నరసింహారెడ్డి, అశోక్ పురుషోత్తం రావు, రాపోతుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రమాదకరంగా ప్రచారబోర్డు తొలిగించిన పంచాయతీ సిబ్బంది



రాజాపూర్, ఏప్రిల్ 1(జనంసాక్షి) : మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో ఒక ప్రైవేటు రియల్ ఎస్టేట్ కంపెనీ ఏర్పాటు చేసిన వెంచర్ ప్రచార బోర్డు ప్రమాదకరంగా రహదారికి అడ్డుగా ఒరిగి, వారం రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు చర్చించుకోవడంతో, అది గుర్తించిన పంచాయతీ కార్యదర్శి బోర్డు ను తొలగించారు. మండల పరిధిలో ని అన్ని గ్రామాల్లో, గ్రామాల రహదారులకిరువైపుల ప్రచార బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని, వాటికి ఎటువంటి అనుమతులు లేకుండా, పంచాయతీ కి కట్టాల్సిన టాక్స్ చెల్లించకుండా ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తున్నారని, వార్షాకాలంలో గాలులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రజలు అంటున్నారు.

## గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌కు వ్యాక్సినేషన్

మల్దకల్ ఏప్రిల్ 1(జనంసాక్షి) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోగర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వ్యాధి రాకుండగా 14 సంవత్సరాలు దాటిన బాలికలందరికీ టీకా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల యొక్క బాలికలకు14 సంవత్సరాలు దాటిన వారికి వేయడం జరిగింది.ఈ కార్యక్రమము వైద్యాధికారిని డాక్టర్ స్వరూపారాణి ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొనగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్దకల్ గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ హాజరు కాగా బుధవారం కేజీబీవీ హాస్టల్ పిల్లలకు హెచ్ పివి టీకా 9 మందికి వేశారు. సిహెచ్ఓ వెంకటస్వామి,హెల్త్ అసిస్టెంట్ నాగేంద్రం,స్టాఫ్ నర్స్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామసభలు తప్పనిసరిగా నిర్వహించాలి : ఎంపీడీఓ

వెల్దండ ఎప్రిల్ 01 (జనంసాక్షి) : మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో ఈసం కృష్ణయ్య సూచించారు. బుధవారం వెల్దండ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తేదీ 2 ఏప్రిల్ 2026 గురువారం రోజున గ్రామ సభలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే



వినతులను స్వీకరించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రామసభ ప్రారంభంలోని రాష్ట్ర గీతాలాపన చేసి, సీఎం సందేశాన్ని చదివి వినిపించాలన్నారు. ప్రత్యేక అధికారులు సూచించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ భీష్వ కార్తీక్ కుమార్, ఎంఈఓ చంద్రుడు నాయక్, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, పర్యవేక్షకులు మోహన్ లాల్, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## పెబ్బేర్ బిజెపి ఆధ్వర్యంలో పురుషోత్తం రెడ్డికి సన్మానం

పెబ్బేరు ఏప్రిల్ 1 జనం సాక్షి



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మెంట్టపల్లి రాచల పురుషోత్తం రెడ్డి , బుడ్డన్న, రామన్న వెంకటేశ్వర రెడ్డి పెబ్బేరు పట్టణ శాఖ తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బిజెపి పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. భారతీయ జనతా పార్టీ నూతన పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కావలి క్రాంతి కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి రాఘవేంద్ర గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ సురగౌని రంగస్వామి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గోనెల అరవింద్ పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌కు వ్యాక్సినేషన్



మల్దకల్ ఏప్రిల్ 1(జనంసాక్షి) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోగర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వ్యాధి రాకుండగా 14 సంవత్స రాలు దాటిన బాలికలందరికీ టీకా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల యొక్క బాలికలకు14 సంవత్సరాలు దాటిన వారికి వేయడం జరిగింది.ఈ కార్యక్రమము వైద్యాధికారిని డాక్టర్ స్వరూపారాణి ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొనగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్దకల్ గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ హాజరు కాగా బుధవారం కేజీబీవీ హాస్టల్ పిల్లలకు హెచ్ పివి టీకా 9 మందికి వేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటస్వామి,హెల్త్ అసిస్టెంట్ నాగేంద్రం,స్టాఫ్ నర్స్,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కంటి పరీక్షలు : ఎస్సై

పెబ్బేరు ఏప్రిల్ 1 (జనం సాక్షి) పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల కంటి పరీక్షలకు పెబ్బేరు మండలంలోనీ ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు ఎస్సై యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా అధికారులు ఆదేశానుసారంగా ప్రవేట్ డైవర్స్ లో మధు మేహం ఉన్నవారిలో కంటిచూపు దెబ్బతిని ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందినీ ముందుగా గుర్తించి, వారికి ప్రత్యేక కంటి ఆపరేషన్ కూడా ప్రభుత్వం ద్వారా



ఉచితంగా కంటి ఆపరేషన్ చేయవచ్చని చెప్పినారు. ఇట్టి క్యాంపు మిగతా ప్రైవేట్ డైవర్స్ అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ సాగర్, చంద్ర శేఖర్, కంటి వైద్యులు ఖాదర్, హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ, పార్వతి, స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్‌లు రాజశేఖర్, తిరుపతయ్య గౌడ్, కొండయ్య, తిరుపతయ్య, ల్యాబ్ ట్రైనింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పశువుల సంత వేలం

**– మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్**

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్01,(జనంసాక్షి): నాగర్కర్నూల్ కల్వకుర్తి మున్సిపాలిటీలో (నేడు,02-04-2026)గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు పురపాలక సంఘం కార్యాలయంలో పశువులసంత వేలం నిర్వహించడం జరుగుతుందని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. పశువులసంత వేలంలో పాల్గొనే వారు (నేడు)గురువారం మధ్యాహ్నం 01-00,గంటలోపు కల్వకుర్తి పురపాలక సంఘం కార్యాలయంలో రూ. 10.00 లక్షలు డిపాజిట్ చెల్లించాలని కమిషనర్ తెలిపారు. పశువుల సంత వేలంలో పాల్గొనేవారు ఇతర నియమ నిబంధనల తెలుసుకు నేందుకు కార్యాలయంలో సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు.

## ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేయాలి

– జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి

మక్తల్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ పరీక్ష సెంటర్లను మక్తల్ లోనే ఏర్పాటు చేయాలని డిటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ వెనకబడ్డ ప్రాంతమైన మక్తల్, మాగనూరు, కృష్ణ తదితర చుట్టుపక్కల గ్రామాల్లో పాఠశాల స్థాయిలో, ఆ తరువాత డ్రాపౌట్ల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. వీరికి చదువుకునే ఒక మంచి సదుపా యంగా ఓపెన్ స్కూల్ విద్య అందుబాటులోకి వచ్చింది. వీరిలో అత్యధికంగా మహిళలు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు ఉండటం జరుగుతుంది. కానీ వీరు విద్యా సంవత్సరాంతం జరిగే పరీక్షలు రాయడానికి చాలా మారుమూల ప్రాంతాల నుంచి, నారాయణపేట జిల్లా కేంద్రానికి రావాల్సి ఉంటుంది. డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, జిల్లా అధ్యక్షురాలు హైమావతి, మక్తల్ మండల అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.



# సొంతింటి కలను సాకారం చేయడమే సర్కారు లక్ష్యం

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

రాజాపూర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును నేడు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడం లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక పెద్ద ఆస్తి అని, ఇలాంటి పథకాల ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవతి, ఉప సర్పంచ్ యాదయ్య, కాంగ్రెస్ నాయకులు శశికళా రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి చెన్నకెశవులు, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లమల్ల ఉపాధ్యాయునికి డాక్టరేట్

**కూలీ నుంచి పిహెచ్.డి దాక ఎదిగిన డా. ఆవుల సైదులు విజయగాథ**





నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 1(జనంసాక్షి): పదవ తరగతిలో ఫెయిలైన ఓ సాధారణ విద్యార్థి, కష్టపడి చదివి డాక్టరేట్ స్థాయికి ఎదగడం అరుదైన విషయం. వివరాల్లోకెళ్తే నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం అనంతవరం గ్రామానికి చెందిన డాక్టర్ ఆవుల సైదులు ఈ విజయగాథకు సజీవ సాక్ష్యంగా నిలిచారు.వ్యవసాయ కుటుంబానికి చెందిన కీ.శే. శ్రీమతి రాములమ్మ, కీ.శే. శ్రీ రంగయ్య దంపతులకు ఎనిమిదవ సంతానంగా జన్మించిన ఆవుల సైదులు,తెలంగాణ రాష్ట్రంలోప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలుగులో పిహెచ్.డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు.పదవ తరగతిలో ఫెయిలైన అనంతరం నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని వైద్య కళాశాలలో భవన నిర్మాణ కార్మికునిగా ఏడాది పాటు పనిచేశారు. అనంతరం ఉన్నత విద్యపై ఆసక్తితో నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఓరియంటల్ కళాశాలలో చేరి పి.డి.సి, బి.ఏ (ఎల్), ఎం.ఎ (తెలుగు) పూర్తి చేశారు. అదనంగా దూరవిద్య ద్వారా ఎం.ఎ సంస్కృతం కూడా పూర్తి చేశారు.హైదరాబాద్‌లో తెలుగు పండిత శిక్షణ పూర్తి చేసిన ఆయన, 2012లో ఏపీ సెట్ మరియు 2017లో యూజీసీ నెట్ పరీక్షలను ఉత్తీర్ణులయ్యారు. దాదాపు 12 సంవత్సరాల పాటు వనపర్తి పట్టణంలోని వివిధ జూనియర్ కళాశాలల్లో సంస్కృత అధ్యాపకులుగా సేవలందించారు.2018లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గురుకుల ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో నాలుగవ ర్యాంకు సాధించి, వనపర్తి జిల్లా, మదనాపురం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో టి.జి.టి తెలుగు ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఎస్సీ గురుకుల పాఠశాలలో పి.జి.టి తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు.ఉన్నత విద్యపై ఆసక్తితో 2018 సెప్టెంబర్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో పిహెచ్.డి ప్రవేశం పొందారు. “నాగర్ కర్నూల్ జిల్లా శతక సాహిత్యం -- ఒక పరిశీలన” అనే అంశంపై ఆచార్య కాకునూరి సూర్యనారాయణ మూర్తి పర్యవేక్షణలో పరిశోధనల చేసి డాక్టరేట్ పట్టా సాధించారు.పదవ తరగతి ఫెయిలైన స్థితి నుంచి ప్రారంభించి అత్యున్నత విద్యను సాధించడం అనేక మందికి ప్రేరణగా నిలుస్తోంది. ఈ సందర్భంగా డా. ఆవుల సైదులు తన తల్లిదండ్రులకు, చిన్నప్పటినుండి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు సాగి కమలాకర శర్మ, రఘు విజయలక్ష్మి, పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య కాకునూరి సూర్యనారాయణ మూర్తి అభినందించారు. అలాగే ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ప్రసాద్ సన్మానించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఉన్నతాధికారులు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.గ్రామస్తులు, మిత్రులు, కుటుంబ సభ్యులు ఈ విజయాన్ని ఆనందంగా స్వాగతిస్తూ, గ్రామానికి పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ ఆవుల సైదులు మాట్లాడుతూ తన ఈ జ్ఞానాన్ని బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులను సమాజంలో అత్యున్నత స్థానంలో ఉంచడానికి అందిస్తానని తెలిపారు.



# చలివేంద్రం ప్రారంభించిన మెకానిక్ రాము

కృష్ణ, ఏప్రిల్ 1 (జనం సాక్షి): మండలం గుడేబల్లూర్ శివారులోని టైరోడ్ దగ్గర బుధవారం మెకానిక్ రాము, స్థానికులు, చలివేంద్రం ప్రారంభించారు. మండలం కార్యాలయాలకు, వివిధ పనులు నిమిత్తం, వెళ్ళే ప్రయాణికులు, పనులు కోసం వచ్చిన ప్రజలకు తమ దాహార్తి తీర్చడానికి మెకానిక్ రాము సహకారంతో చలివేంద్ర ఏర్పాటు చేశామన్నారు. రోజు,రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచు కొని ప్రతి ప్రజలకు చలివేంద్ర ఎంతో ఉపయోగ పడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో, నాలుగో వార్డ్ మెంబ ర్స్ కొంకల్ ఆంజనేయులు, మూడవ వార్డ్ కొంకల్ రవీంద్ర, మాజీ ఎంపిటిసి వాకిటీ నారాయణ, గాజుల గుండప్ప సౌకరి, మాజీ ఎంపిటిసి కొంకల్ వెంకటేష్, అనిల్ గౌడ్, మెకానిక్ రాము, చంద్రు, మెకానిక్ ఆంజనేయులు, మెకానిక్ సుబ్బా రెడ్డి, సత్తి బస్సు, వాసు నాగేంద్ర, తదితరులు, పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు

పెంట్లవెల్లి, ఏప్రిల్ 1 (జనం సాక్షి) : పెంట్లవెల్లి మండలం మాధవస్వామి నగర్ గ్రామపంచాయతీలో ఈరోజు జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంటే వెంకటస్వామి పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సలేశ్వరం జాతరకు వెళ్లే వాహనాలకు ‘టోల్’ తీసుకోవద్దు

**- సామాజిక కార్యకర్త నర్సింహ**



నారాయణపేట ఏప్రిల్ 1(జనం సాక్షి): తెలంగాణ అమరనాథ్ యాత్ర గా ప్రసిద్ధి చెందిన సలేశ్వరం లింగమయ్య దర్శనానికి వెళ్లే భక్తుల వాహనాలకు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అధికారులు టోల్ రుసుము వసూలు చేయడం చాలా అన్యాయం అని సామజిక కార్యకర్త హెచ్. నర్సింహ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దేశంలో హిందువులు వారివారి దేవుళ్లకు, దేవతలకు పూజలు చేసి మొక్కులు చెల్లుచుకుందామంటే టోల్ రుసుము, వివిధ పూజల రుసుములు చెల్లించలేక సామాన్య భక్తులు దేవుళ్ళకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దేవాలయాల, దర్శనీయ స్థలాల పరిరక్షణ మరియు అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాహించాలని కోరారు. దేవాలయాల దగ్గర, దర్శనీయ స్థలాల దగ్గర హుండీ డబ్బులు, వివిధ రకాలుగా వసూలు చేసిన డబ్బులు దేవాలయాల అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించే విధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకోని రావాలని డిమాండ్ చేశారు. దేవుని భక్తుల డబ్బులు దేవుళ్ళకు, దేవతలకు మాత్రమే ఖర్చు చేయాలనీ తెలిపారు. దేవాలయాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వాలు వేరే పనులకు ఖర్చు చేయడం అన్యాయం అని అన్నారు. వేరే మతాల వాళ్ళ ధార్మిక స్థలాలలో వచ్చిన ఆదాయం వాటికీ మత్రమే ఖర్చు పెట్టినప్పుడు, హిందూ దేవాలయాల ఆదాయం వేరే పనులకు ఎందుకు ఉపయోగిస్తున్నరో చెప్పాలని కోరారు. టోల్ రుసుము పేరుతో, వివిధ పూజ పేర్లతో వసూలు చేసే రుసుములు రద్దు చేసినప్పుడే సామాన్య భక్తులు దేవుణ్ణి, దేవతలను దర్శించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. సలేశ్వరం అటవీ శాఖ అధికారులు 2 వీలర్ కు 100,ఆటోలకు 300,కార్లు, జీపులకు 500,బస్సు, లారీలు, డీసిఎం లకు 1000రూపాయలు వసూలు చేయడం తగదు అని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించి ఈ రుసుములు వసూలు చేయడం ఆపించాలని కోరారు.

# వైభవంగా పడిపూజోత్సవం



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 1 (జనంసాక్షి): శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి జయంతిని బుధవారం ఉదయం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో భక్తుల భజనల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సుందర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి గవ్వమఠం విజయ శాస్త్రి శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు నిర్వహించిన భజనల కీర్తనల మధ్య అత్యంత వైభవంగా పడిపూజోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా పడిని గురుస్వాములు సుందర్ గురుస్వామి, తీగల శేఖర్ గురుస్వామి, జగన్ గురుస్వామి తదితరులు వెలిగించగా భక్తులు తిలకించారు. ఇంకా ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు అనిల్ గురుస్వామి, మురళి గురుస్వామి, శేఖర్ గురుస్వామి, ప్రవీణ్ గురుస్వామి, యాదగిరి గురుస్వామి, సురేష్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రధాన పూజారి గవ్వమఠం విజయ శాస్త్రి ఆశీర్వచనాలు అందజేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు.

## మణికంఠ స్వామి ఆలయంలో భజన కీర్తనలు



పెబ్బేరు ఏప్రిల్ 1 జనం సాక్షి పెబ్బేరు పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో “ఉత్తరా నక్షత్రం” సందర్భంగా బుధవారం శ్రీ మణికంఠ స్వామి జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధలమధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని పుష్పాలతో చూడము చ్చటగా అలంకరించి భక్తులకు అయ్యప్ప స్వామి దర్శనమిచ్చారు. ఆలయం ప్రాంగణంలో భక్తులు స్వామి శరణాలతో మారుమోగించారు. ఆలయ కమిటీ సభ్యులు, భజన బృందం సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదలకు ప్రభుత్వం కొండంత అండ : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల, ఏప్రిల్ 01 (జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. బుధవారం జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 179 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్యం వంటి క్లిష్ట పరిస్థితుల్లో చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో కీలకంగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా తాము నిరంతరం శ్రమిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, బాధితులకు ఈ ఆర్థిక సహాయం అండగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





## లక్ష్యాన్ని చేరిన ఆస్తి పన్ను వసూళ్లు

జడ్చర్ల, ఏప్రిల్ 1 (జనంసాక్షి): 15వ ఆర్థిక సంఘం నిధుల సాధనలో భాగంగా జడ్చర్ల పురపాలక సంఘం కీలక లక్ష్యాన్ని చేరిందని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో జరిగిన సమావేశంలో కమిషనర్ లక్ష్మారెడ్డి, చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన రూ. 3.90 కోట్ల ఆస్తి పన్ను వసూళ్ల టార్గెట్‌ను మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది విజయవంతంగా పూర్తి చేయడంతో రెవెన్యూ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. నిర్దేశిత సమయంలో లక్ష్యాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ నిధుల ద్వారా పట్టణ అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గ్రామసభలు తప్పనిసరిగా నిర్వహించాలి

– ఎంపీడీవో గీతాంజలి

మిడ్జిల్. ఏప్రిల్ 1:(జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, మండలంలోని అన్ని గ్రామాలలో తేదీ 02.04.2026 (గురువారం) ఉదయం 10:00 గంటలకు గ్రామ సభలు నిర్వహించాలని ఎంపీడీవో గీతాంజలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సభలలో సంబంధిత గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు మరియు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు విధిగా పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా గ్రామ ప్రజలందరూ, యువత, మహిళలు మరియు రైతులు ఈ సభకు పెద్ద ఎత్తున హాజరై, మీ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని /గ్రామ సభలు విజయవంతం చేయాలని కోరారు.

## అక్షర స్కూలు గుర్తింపును రద్దు చేయండి



వనపర్తి బ్యూరో ఏప్రిల్1 జనంసాక్షి : బిఆర్ఎస్‌వి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అక్షర స్కూల్ గుర్తింపును రద్దు పైన కఠిన చర్యలు తీసుకోవాలని. యాజమాన్యం పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి బి ఆర్ ఎస్ వి వనపర్తి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ వినతి పత్రం అందించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ చంద్రశేఖర్ పి శివ గౌడ్, పి లక్ష్మణ్ గౌడ్ ఎస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబం పరామర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 1 జనంసాక్షి వనపర్తి పట్టణంలోని పలు బాధిత కుటుంబాలను బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. 25వ వార్డుకు చెందిన రిపోర్టర్ సిరాజుద్దీన్ ఇద్దరు కుమారులు ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు తీవ్ర శోకంలో ఉన్న సిరాజుద్దీన్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి చిన్నారుల మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు సంవత్సరాల లోపు వయసు గల ఇద్దరు చిన్నారులు మృతి చెందడం దురదృ ష్టకరమును ఆయన ప్రగడ సానుభూతిని తెలియజేశారు.కొన్ని సంఘటనలు జీవితంలో తీవ్ర నష్టాన్ని కలుగజేస్తాయని,ఇలాంటి కష్ట సమయంలో నిలదొక్కుకొని ముందడుగు వేయాలని వారికి ధైర్యాన్ని చెప్పారు.అనంతరం 3వ వార్డుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు యూసఫ్ అనారోగ్యంతో ఉన్నాడని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి యూసఫ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మూడవ వార్డుకు చెందిన ప్రజా వైద్యశాల అంబులెన్స్ డ్రైవర్ మాతృమూర్తి ఫజీలత్ బేగం ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే బుధవారం పరామర్శించారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలు మృతి చెందుతే ఆ బాధ మర్చిపోలేము అని ఇలాంటి దురదృష్టకర పరిస్థితి ఎవరికి రాకూడదని ఎమ్మెల్యే వాపోయారు. నాగవరం తాండకు చెందిన మన్యం నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రిలోనే మార్చురీలో గల మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.సైకిల్ పై వెళ్తున్న సమయంలో అటుగా వెళుతున్న మరో వాహనం టైరు పగిలి సైకిల్ పై వెళ్తున్న మన్యం నాయక్ బలంగా తగలడంతో కూరగాయల పాలైన ఆయన మృత్యువాత పడ్డట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబానికి ప్రభుత్వ పరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందించేలా చూస్తామని కుటుంబం మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ రవియాదవ్, మైనార్టీ నాయకుడు రహీం, లక్కాకుల సతీష్, జంపన్న యాదవ్, రఫీక్, ఇర్ఫాన్, వసీం, బషీర్ జహం గీర్, పాషా,అస్లాం, జమీల్, తిరుపతి యాదవ్, యాదగిరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవలు అందించిన అధికారులు ఆదర్శంగా నిలుస్తారు

– మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 1 జనంసాక్షి ప్రభుత్వ సేవలో నిబద్ధతతో పనిచేసి, ప్రజలకు విశేష సేవలు అందించిన, అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు వనపర్తి పట్టణంలోని పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఆయన ఘనంగా సన్మానించారు. వనపర్తి పట్టణం 25,వ, వార్డుకు చెందిన పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి, వనపర్తి జిల్లా డా. కె. వెంకటేశ్వర్ రెడ్డి విజయవంతంగా తన సేవలను పూర్తి చేసి పదవీ విరమణ పొందిన సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి దంపతులను శాలువాతో సన్మానించి, వారి సేవలను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే వనపర్తి పట్టణం 29వ వార్డుకు చెందిన ఎంపీటీవో రవీంద్రబాబు, పదవీ విరమణ చేసిన సందర్భంగా వారి దంపతులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించి, భవిష్యత్తులో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. వనపర్తి పట్టణం 28వ వార్డుకు చెందిన వెంకటరమణ (జెడి సీపీఓ) పదవీ విరమణ పొందిన సందర్భంగా వారి దంపతులకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి పట్టణం 29వ వార్డుకు చెందిన రణదీవ్ గారు (రిటైర్డ్ టీచర్) పదవీ విరమణ చేసిన సందర్భంగా వారి దంపతులకు ఘనంగా సన్మానం చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో నిబద్ధతతో పనిచేసి, ప్రజలకు విశేష సేవలు అందించిన అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. మాజీ మంత్రి గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,ప్రేమ్ నాథ్ రెడ్డి,నాగన్న యాదవ్ కౌన్సిలర్ మురళి సాగర్,విష్ణు సాగర్, నరసింహ, జోహేబ్ హుస్సేన్, ఆరిఫ్, వంశి పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శోభాయాత్రలు ప్రశాంతంగా నిర్వహించాలి




**– డి.ఎస్.పి వెంకటేశ్వర్లు**

మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 01 (జనం సాక్షి ):జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు, బుధవారం మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డి.ఎస్.పి శ్రీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ, హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరగాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ మరియు ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**– మహబూబ్ నగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య**

మహబుహబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 01 (జనం సాక్షి): మహబూబ్‌నగర్ "హనుమాన్ జయంతి" పండుగను దృష్టిలో ఉంచుకొని శాంతి భద్రతలు పరిరక్షణ కోసం శోభాయాత్రలలో డీజేలను అనుమతించవద్దని జిల్లా పోలీసు శాఖ కఠిన నిర్ణయం తీసుకున్నది. జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు, బుధవారం మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ అప్పయ్య పట్టణ పరిధిలోని డీజే నిర్వాహకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి స్పష్టమైన మరియు కఠినమైన సూచనలు జారీ చేశారు.





## సీసీ రోడ్డు పనులు ప్రారంబించిన శివారెడ్డి

నారాయణపేట ఏప్రిల్ 1(జనం సాక్షి):నారాయణపేట మండలం శేర్నపల్లి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పథకం ద్వారా 5లక్షల నిధులతో సి సి రోడ్డు నిర్మాణం పనులను విచ్చేసినటువంటి నారాయణపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి, జిల్లా మత్స్యశాఖ చైర్మన్ ఆలుగడ్డ కాంతు, గ్రామ సర్పంచ్ రంగం అనురాధ వెంకటేష్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో అదేవిధంగా వార్డు సభ్యులు ,గ్రామ పెద్దలు , యువత యువకులు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ పనులు పరిశీలించిన ఎస్పీ



రాజాపూర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : జాతీయ రహదారి 44 విస్తరణలో భాగంగా రాజాపూర్ మండల కేంద్రంలో వంతెన నిర్మాణ పనులు మొదలైనాయి. సర్వీస్ రోడ్డు విస్తరణ లో జాప్యం జరిగి, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని, బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి ఎన్‌ఎచ్ హైవే అధికారులకు సూచించారు. ఈ సమయంలో సర్పంచ్ రామకృష్ణ, జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్సై రాజశేఖర్ ఉన్నారు.

## ఉదారత చాటుకున్న విమల్ చౌదరి



రాజాపూర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : మండల కేంద్రంలోని మోత్కూల కుంటా గ్రామపంచాయతీకి గ్రామ సర్పంచ్ గీత కృష్ణ నాయక్ మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో తండాలో అండర్ డ్రైనేజిని నిర్మిస్తుండగా, వాటర్ బయటికి వెళ్ళడానికి కొంత స్థలం అవసరం ఉండగా గ్రామ సర్పంచ్ గీత మరియు వార్డు సభ్యులు వ్యాపారవేత్త విమల్ చౌదరి దృష్టికి తీసుకోవెళ్లగా ఆయన వెంటనే స్పందించి తన సొంత భూమిలో నుండి 180 గజాల భూమిని విరాళంగా గ్రామపంచాయతీకి ఇవ్వడం జరిగింది.గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్మిస్తున్న విమల్ చౌదరి కి తండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిగా మరియు తండా వాసులు కృష్ణ నాయక్,శ్రీనివాస్ నాయక్,రమేష్ వస్య,నివాస్ ,అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడే వనపర్తిలో సర్దార్ పాపన్న వర్ధంతి

**– జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ పిలుపు**





వనపర్తి బ్యూరో ఏప్రిల్2 జనంసాక్షి ఈనెల 2న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఉదయం 9 గంటలకు బహుజన చక్రవర్తి దేశంలోనే తొలి తెలుగు చక్రవర్తి నాసగౌని సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి సందర్భంగా ఉదయం 9 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఆయన ఆత్మకు శాంతి చేకూరే విధంగా ఆయన వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌడ సోదరులతో పాటు బహుజన లోపం ఎస్సీ, ఎస్టీ పిసి మైనార్టీ ప్రజలు నాయకులు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: ఎస్పీ వినీత్

నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 1(జనం సాక్షి):శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ30 పోలీస్ ఆక్ట్ ఏప్రిల్ 30వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్ర మాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను,మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు.నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## హనుమాన్ జయంతిచికి పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ




నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 1(జనం సాక్షి):హనుమాన్ జయంతి సంద ర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 62 హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించబడుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు.హనుమాన్ శోభాయాత్రల సందర్భంగా ప్రధాన చౌరస్తాలు,సున్నిత ప్రాంతాల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని,నిరంతర పెట్రోలింగ్ నిర్వహించేందుకు పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం మానిటరింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.సోషల్ మీడియా ద్వారా రూమర్లు వ్యాప్తి చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని,ఎవరైనా అనవసరమైన పోస్టులు చేసి సామాజిక విభేదాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ర్యాలీల సమయంలో వీడియో రికార్డింగ్ నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రాంతాల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. హనుమాన్ జయంతి ర్యాలీల సందర్భంగా యువకులు సంయమనం పాటించాలని, ఉత్సవ కమిటీ నిర్వాహకులు వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.



## నేటి సమగ్ర విద్యా విజ్ఞాన ప్రద్రర్శన యందు ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది సన్ డయల్ ప్రద్రర్శన

అమరచింత ఆత్మకూర్ జనం సాక్షి ఎన్.వి.రామ ప్లే స్కూల్ వారి ఓపెన్ హౌస్ ,ప్రైమరీ తరగతులు భాషకు సమప్రాధాన్యం కల్పించిన విధానం తల్లిదండ్రులకు చాలా సంతోషాన్నిచ్చింది. అలాగే హైస్కూల్ విద్యార్థులకలయికలో భౌగోళిక శాస్త్రం ,భౌతిక శాస్త్రం అయస్కాంతీకరణ ,ఆర్టిఫిసియల్ ఇంటిలిజన్స్ వారి రోబోట్‌లు చాలా అద్భుతమైన ఆవిష్కరణలు. స్పేస్ మరియు అటల్ టింకరింగ్ ల్యాబ్ వారి ఆధ్వర్యంలో ఆధునిక భోధన సంబంధించిన అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆత్మకూరు పుర ప్రజలతో ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల రాకతో ఈ ప్రదర్శనలకు మరింత వైభవం మరియు ఆనంద సంబరం .ప్రముఖులు మరియు విద్యావేత్తలు పిల్లల ప్రదర్శనలు చూసి అభినందించారు. వారి సంబరాలను చూసిన పాఠశాల యాజమాన్యం డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ మరియు ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడు హర్షం వ్యక్తం చేశారు .

## అరుదైన వ్యాధికి అద్భుత శస్త్రచికిత్స

**- పిఓఇఎం విధానంతో 12 ఏళ్ల బాలుడికి కొత్త జీవితం**



మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 1 (జనం సాక్షి): ఆహారం మింగలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోజురోజుకూ క్షీణిస్తున్న 12 ఏళ్ల బాలుడికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యాధునిక సాంకేతికతతో అద్భుతమైన శస్త్రచికిత్స చేసి కొత్త జీవితం ప్రసాదించారు. అత్యంత అరుదుగా కనిపించే ఈసోఫాగస్ వ్యాధి టైప్--1 అకలేషియా కార్డియాతో బాధపడుతున్న బాలుడి పరిస్థితిని సమయానికి గుర్తించిన వైద్య బృందం, క్లిష్ట పరిస్థితిని విజయవంతంగా అధిగమించింది.అత్యున్నత నైపుణ్యం, ఆధునిక వైద్య పద్ధతుల సమన్వయంతో డా. కృష్ణ నునసవృత్య ఆధ్వర్యంలోని గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణుల బృందం ప్రపంచ స్థాయి మినిమల్ ఇన్వేసివ్ విధానం పేరొరల్ ఎండోస్కోపీ మ్యోటమి ను విజయవంతంగా నిర్వహించింది. యశోదా హాస్పిటల్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కన్సల్టెంట్ గ్యాస్ట్రాఎంట్రాలజిస్ట్ ఒ హెపటాలజిస్ట్ డా. కిషన్ సన్నవత, కనసల్టంట్ పీడియాట్రిషియన్ ఒ నీయోనాటాలజిస్ట్ ప్రసాంత్ బాబు.బీ మాట్లాడుతూ, అత్యాధునిక గ్యాస్ట్రోఎంటరాలజీ సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మరియు 24 గంటల అత్యవసర వైద్య సేవలతో క్లిష్టమైన కేసుల్లో కూడా విజయవంతమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి**

**ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



జడ్చర్ల, ఏప్రిల్ 1 (జనంసాక్షి): జడ్చర్ల మండలం పెద్ద ఆదిరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం జరగడం శుభపరిణామమని, భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హోమ పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో నేతలు, వివిధ గ్రామాల సర్పంచులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.